విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య www.suryaa.news



ప్రభాత సూర్య PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక www.suryaa.news

హైదరాబాద్

27-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 206

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం



## ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,, ప్రభాత సూర్య :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా



# బతుకులు బుగ్గి

## మార్కాపురం శివారులో టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

## ఐదు నెలల పసికందు సహా 14 మంది సజీవ దహనం

- 29 మందికి గాయాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలు
- డీఎన్ఏ పరీక్షలు చేయించి బంధువులకు అప్పగించేందుకు ఏర్పాట్లు
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం
- బస్సుప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- ప్రమాదంపై అధికారులతో ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన సేవలకు ఆదేశం
- మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన
- మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.




2లో

**మార్కాపురం, ప్రభాత సూర్య :** బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

## కడియం , సంజయ్‌లపై విచారణ

విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

- మిగతా 2వ పేజీలో



## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక

వాషింగ్టన్: ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.

## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

- నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన
- రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం

**హైదరాబాద్,, ప్రభాత సూర్య :** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.

## మోదీ ప్రకటన వల్లే..

- గ్యాస్ కల్లోలానికి ప్రధాన మంత్రి వ్యాఖ్యలే కారణం?
- కరోనా తరహా సంక్షోభం ఎదురవుతోందన్న మోదీ
- తీవ్ర ఆందోళనకు గురైన వాహనదారులు
- పెట్రోలు బంకుల్లో భారీ సంఖ్యలో బారులు
- బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు.. కొన్నిచోట్ల తాళం

2లో



హైదరాబాద్‌లో పెట్రోలు బంకులకు తాళం వేస్తున్నారు. కొన్ని బంకుల్లో తాళం వేయకపోయినా.. నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారుల నుంచి కార్ల యజమానుల వరకు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. తెరిచి ఉంచిన బంకుల వద్ద పెద్దసంఖ్యలో వాహనాలతో బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితి హైదరాబాద్ లో మాత్రమే కాదు..

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు

- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

- మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా
- దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా
- సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి

**హైదరాబాద్,, ప్రభాత సూర్య :** బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని

# కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

(మొదటి పేజీ తరువాయి)

(మొదటి పేజీ తరువాయి)

తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

# బతుకులు బుగ్గి



(మొదటి పేజీ తరువాయి)

బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై మంత్రులు అనిత, జనార్ధన్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రమాదం జరిగిన తీరుపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ, కలెక్టర్ వివరించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో 13 మంది చనిపోయారని, 22 మంది గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు చెప్పారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు జగిత్యాల నుంచి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై డ్రైవర్‌ను విచారించగా.. తన వాహనం స్టీరింగ్ స్టక్ అయ్యిందని చెప్పాడని.. దీనిపై నిజానిజాలను అధికారులు పరిశీలిస్తున్నారని సీఎంకు తెలియజేశారు. బస్సు పూర్తిగా ఆపోజిట్ రూట్‌లో వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పరిస్థితి విషమంగా ఉన్నవారిని గుంటూరు ఆసుపత్రికి తరలించే ఆలోచనలో ఉన్నామని సీఎంకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

# కడియం , సంజయ్‌లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.


# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

(మొదటి పేజీ తరువాయి)జ

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. కేవలం లీకేజీలు, మరమ్మతులతోనే కాలం గడుస్తోంది.కొత్త పథకం పేరుతో స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పటికే పనిచేస్తున్న పాత నీటి పథకాలకు తాళాలు వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)



ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది (ఎసజీని జా ఇనీన్గా÷తిఇబి). ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి: రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ

ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

హైదరాబాద్:తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్-డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు



చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

## కాలువ దాటడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు విరమించుకోవాలి

**బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరూ కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనకాడం**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**





**భువనగిరి, మార్చి 26(ప్రభాత సూర్య ):** భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని రైతుల వ్యవసాయ పొలాల మధ్యన నుంచి బస్వాపురం ప్రాజెక్టు నుండి ఇతర ప్రాంతాలకు నీళ్లు వెళ్ళడానికి తవ్విన కాలువను రైతులు, వృత్తిదారులు, గ్రామీణ వ్యవసాయ కూలీలు దాటడానికి, రాకపోకలు కొనసాగించడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి , అధికారులు వెంటనే విరమించుకోవాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరితో కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనుకాడబోమని వారు హెచ్చరించినారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని, కాలువలో ఉన్న పైపులను అక్రమంగా తొలగించవద్దని గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులతో కలిసి కాల్వ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాల్వ దగ్గర ఆందోళన చేసి ఇప్పుడేమో ఎమ్మెల్యే అయిన తర్వాత బ్రిడ్జి అవసరం లేదు పైపులను తొలగించాలని అనడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. అధికారం కోసం ఒక మాట, అధికారం చేపట్టినంక మరొక మాట మాట్లాడకుండా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని 50 శాతం మంది వ్యవసాయ కూలీలకు, రైతులకు, వృత్తిదారులకు ఉపయోగపడుతున్న గుట్టలు, వ్యవసాయ భూములు, వృత్తిదారుల చేపల కుంటలు కూడా కాలువ అవతలి భాగంలో ఉన్నాయని తెలిపారు. స నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని గత 60, 70 సంవత్సరాల క్రితం వందమందికి పైగా పేదలకు ఇచ్చారని మరి ఆ భూముల దగ్గరికి కాలువ దాటి ఎలా వెళ్తారని అధికారులను ప్రశ్నించారు. గొర్ల, మేకల పెంపకము దారులు, పాడి రైతులు తమ గొర్లను, మేకలను, బర్లను, ఆవులను రోజు మేత మేపడానికి కాలువ దాటి వెళ్తారని మరి వాళ్లు కూడా ఎక్కడనుండి వెళ్లాలని అడిగారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాల్వపై బ్రిడ్జిని నిర్మాణం చేపడతామని కాలమెల్లదీసపారని, ఈ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాల నుండి ఇదిగో అదిగో బ్రిడ్జి అని చెప్పి ఇప్పుడేమో మాట తప్పుతున్నారని విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా ప్రజలను ఇబ్బందుల పాలు చేసే పనులను చేపడితే చూసుకుంటూ ఊరుకునే ప్రసక్తి లేదని అవసరమైతే గ్రామ ప్రజలందరం కలిసి కాలువనే పూడుస్తామని నర్సింహ హెచ్చరించారు. గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ రాంపల్లి కృష్ణ , మాకోల్ల సత్యం మాట్లాడుతూ ఇప్పటికే చాలామంది రైతులు కాలువ కోసము తమ భూములను కోల్పోయినారని అన్నారు. ఉన్న భూముల దగ్గరికి కూడా పోకుండా దారి లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకొని కాల్వపైన బ్రిడ్జి నిర్మాణము చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం తర్వాతనే కాలువలో ఉన్న పైపులను తొలగించాలని వారు కోరినారు. లేకపోతే ఆందోళన, పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గ్రామ ఉప సర్పంచ్ అందె మల్లేశం, వార్డు మెంబర్లు జక్కుల మల్లేశం, కొండమడుగు అశోక్, గజ్జి కవితా కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండా అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు గోదాల వెంకటరెడ్డి, శెట్టి ఐలయ్య, కొండ పాండు, ఎంకర్ల పాండు, వీరేశం, రాజు, నరేష్, కొండమడుగు పోశయ్య, జహంగీర్, ఎడ్ల కిష్టయ్య, ఏశమైన నరసమ్మ, కూకుట్ల మల్లమ్మ, ఎడ్ల సరూప, కర్రే లక్ష్మి, కొండ మహేశ్వరి, నవ్య, రాగుల లక్ష్మి, పసుల కావ్య, ఏశమైన మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఉపకారణాలు అందించిన ఎస్బిఐ







**లిసద్వినియోగం చేసుకోవాలి... సీడీపీఓ మమత**

**మిర్యాలగూడ మార్చి 26:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టులోని యాద్గార్పల్లి -1 అంగన్వాడి కేంద్రంకు పాన్ ఇండియా, ఎస్బిఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు అవసర రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు, స్టీల్ కప్పులు, పలకలు, ఎల్ఇడి టీవీ, పుస్తకాలు, పెన్సిల్లు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. సిడిపిఓ రేఖల మమత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారంతో అందించిన అనేక ఉపకరణాలు అంగన్వాడి కేంద్రానికి చాలా ఉపయోగపడతాయని పిల్లల పోషణ విద్యాభివృద్ధికి చాలా ఉపయోగ పడతాయని మిత్రా హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ వారికి మరియు కార్య క్రమంలో పాల్గొన్న రాజీవ్ చౌక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతీరోజు అంగన్వాడి కేంద్రాలలోని ప్రీ స్కూల్ కు పంపించాలని ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ సిలబస్ నేర్పించబడుచున్నది కావున అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారంతో అందిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిత్ర హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి పిల్లలకు తినే ప్లేట్లు, వాటర్ బాటిల్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఎస్బిఐ మేనేజర్ నరేంద్ర పిల్లలకుఎల్ఈడి టీవీలను అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి. హేమాదేవి. అంగన్వాడీ టీచర్లు కె.భాగ్యలక్ష్మి, జె. లక్ష్మి, సత్యలక్ష్మి, ఎస్కె.నాగూర్ బి, హెల్త్ డిపార్ట్మెంట్, ఆయమ్మలు ప్రీ స్కూల్ పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరతతో వ్యవసాయ రంగానికి తీరని లోటు

**వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు**




**ప్రభాత సూర్య మాడుగుల పల్లి( మర్చి 26)ప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పడిన పెట్రోల్ డీజిల్ కొరత వల్ల వ్యవసాయ రంగం కుదేలు కా నున్నట్టు సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధం పేరుతో డిజిల్ పెట్రోల్ గ్యాస్ కృత్రిమ కొరత ఏర్పరుస్తున్నారని దీనివల్ల గృహ అవసరాలే కాక వ్యవసాయ రంగంపై తీవ్రమైన ప్రభావం చూప నుందని ప్రభుత్వం చొరవ తీసుకొని కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయకట్టు ప్రాంతమే కాక నానా ఆయకట్టులో కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పొట్ట దశలో వరి పొలాలు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయని కోత దిశలో ఆయకట్టులో పొలాలు ఉన్నాయని ఈ దశలో పెట్రోల్ డీజిల్ అందకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇరాన్ అమెరికాలో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు శక్తి ఉండి కూడా ఆపకుండా చేతులు ముడుచుకొని కూర్చోవడం సరైనది కాదన్నారు. పాలకులు రైతుల జీవితాలతో ఆడుకోవద్దని అది దేశానికే శ్రేయస్కరం కాదని వారు తెలిపారు. కొరతను ప్రభుత్వం వెంటనే స్పందించి తీర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ కొరత లేదని మంత్రులు చెబుతున్న దాంట్లో వాస్తవం లేదనిపిస్తుందని వారి ప్రకటన విరుద్ధంగా కింది స్థాయిలో జరుగుతుందని ఇలాంటి దివాలాకోరు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టొద్దని వారు హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నాయకులు మంగారెడ్డి రవి నాయక్ జగదీష్ చంద్ర ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వమ లేక అరెస్టుల ప్రభుత్వమ

**డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్**



**సశీస్థాన్ నారాయణపురం, మార్చి 26(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ ని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ఎట రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇలాంటి ఉద్యోగాలను భర్తీ చేయని ఈ ప్రభుత్వం నిరుద్యోగులకి ?4,000 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఒక రూపాయి కూడా నిరుద్యోగునికి వచ్చిన దాఖలాలు లేవు ...

## ధర్మ బిక్షం పేదల పక్షం

## 15వ వర్ధంతి సందర్భంగా నివాళులు



**మర్రిగూడ, మార్చి 26: ప్రభాత సూర్య:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా స్మరించారు. ఈ సందర్భంగా గీత పనివార్ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎరుకల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ, ధర్మ బిక్షం నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసి, పేద ప్రజల పెన్నిధిగా నిలిచారని కొనియాడారు. అలాగే ఆయన శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గీత కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ధర్మ బిక్షం కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన ఆశయాలతో ప్రేరణ పొందిన వేలాది మంది విద్యార్థులు, యువకులు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, సిపిఐ మండల నాయకులు అయితగోని వెంకటయ్య, వేముల సత్తయ్య, కర్నాటి అంజయ్య, ఎరుకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడి మరణం పై పోలీసు యంత్రాంగం సమగ్ర విచారణ చేయాలి

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

**మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ MRPS జిల్లా అధ్యక్షుడు సంగారెడ్డి.**



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం దళిత యువకుడైన నాయికోటి ప్రభు కిరణ్ మరణం అనుమానాస్పదంగా ఉందని ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైస గల బుచ్చంద్ర మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన శివ శంకర్ గౌడ్ మద్యం తాగుదామని తీసుకెళ్లి రాత్రి సమయంలో ఇద్దరు మద్యం సేవించిన అనంతరం ప్రభుకిరణ్ ను ఒక్కడే ఇంటికి తీసుకొచ్చిన తదుపరి కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగిందని,ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులకు తెలియకుండా సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం అనుమానాస్పదంగా కనిపిస్తుందని, మృతి చెందిన ప్రభు కిరణ్ శరీరంపై అక్కడక్కడ మాసిన గాయాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మృతి పై పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ 20 సంవత్సరాల దళిత యువకుడు అనుమానాస్పదంగా మరణించడం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఎదిగిన కుమారుడు అనుమానాస్పదంగా మరణించడం కుటుంబానికి తీవ్ర శోకాన్ని మిగిల్చిందని,ఈ విషయంలో వీ౹రా బృందం భాదిత కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందని అన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ ఇంకా ఫోరెన్సిక్ ల్యాబ్ నమూనాలు నిష్పక్షపాతంగా జరగాలని పోలీస్ యంత్రాంగం కూడా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని బుచ్చంద్ర అన్నారు. ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, మాదిగ సమాజం దళిత సమాజం అండగా ఉంటుందని తెలియజేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంధగళ్ళ వీరయ్య మాదిగ ఎం.ఎస్.పి జిల్లా గౌరవ అధ్యక్షుడు కోర్పోల్ శ్రీహరి,పొట్లగళ్ల శంకర్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రాంరెడ్డిపల్లిలో వామపక్ష నేత హౌస్ అరెస్ట్

**మర్రిగూడ మార్చి 26 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో వామపక్షవాది, సీనియర్ నాయకుడు సాలూవోజు రామలింగా చారిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. స్థానిక పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశముందని భావించిన మర్రిగూడ పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యపై వామపక్ష నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యగా దీన్ని అభివర్ణిస్తూ, వెంటనే హౌస్ అరెస్ట్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నామని పోలీసులు తెలిపారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## సూర్యాపేట జిల్లాకు బొమ్మ గాని ధర్మభిక్షం పేరు పెట్టాలి

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**ప్రభాత సూర్య //మాడుగుల పల్లి (మర్చి 26)ప్రతినిధి:** స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కమ్యూనిస్టు నేత బొమ్మగాని ధర్మ బిక్షం 25వ వర్ధంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. బొమ్మగాని ధర్మ బిక్షం మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా ఎన్నికై అనునిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి పోరాడారని, సూర్యాపేట పట్టణంలో తొలి హాస్టల్ నిర్మించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి చైతన్యవంతులను చేసినాడని, గల్లీ నుంచి ఢిల్లీ దాకా బడుగు బలహీన వర్గాల గొంతుకై వినిపించారని ఎమ్మెల్యేగా ఎంపీగా ఆయన జీవితం బడుగు బలహీన వర్గాలకే అంకితం చేశారని అన్నారు. చేతి వృత్తిదారుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమించారని ఆయన జ్ఞాపకార్థం సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మ బిక్షం జిల్లా అని పేరు పెట్టాలని లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారూ.

## చెత్త సేకరణలో అందరూ సహకరించాలి..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రివ్యూ మీటింగ్ శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్ లో కమిషనర్ శ్రీజన ఐఎఎస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు. మరియు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య కిచర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇంజనీరింగ్ కి సంబంధించినటువంటి పలు సమస్యలపై కూడా మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ప్రతి పనిని లోతుగా పర్యవేక్షించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి శ్రీజన ఐఎఎస్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఈ మీటింగ్ లో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐ ఎ ఎస్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ ఐ ఎ ఎస్ కూకట్పల్లి జోన్, అన్ని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డిఈ, ఎస్ డబ్ల్యుఎంఎస్ లు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్స్ అంకాలజిస్ట్ వంశీకృష్ణారెడ్డి




**మిర్యాలగూడ మార్చి 26:-( ప్రభాత సూర్య):** అత్యాధునిక వైద్య సేవలతో క్లిష్ట కాన్సర్ ఏపీఎంఎల్ కేసును విజయవంతంగా మలక్ పేట్, యశోద హాస్పిటల్స్ వైద్య బృందం నిర్వహించారని హాస్పిటల్స్ కన్సల్టెంట్ మెడికల్ అంకలజిస్ట్ డాక్టర్ జి. వంశీకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక స్వాగత్ హోటల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా (ఏపీఎంల్) అనేది అరుదైన కానీ అత్యంత ప్రమాదకర రక్త క్యాన్సర్ చికిత్స అన్నారు. సకాలంలో గుర్తించి తక్షణమే చికిత్స ప్రారంభించకపోతే తీవ్ర రక్తస్రావాలు, సంక్రమణలు మరియు అవయవ వైఫల్యం వంటి ప్రాణాంతక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఆధునిక ఆంకాలజీ, హీమటాలజీ చికిత్సలతో, ప్రోటోకాల్ ఆధారిత కెమోథెరపీ ద్వారా వ్యాధిలో జీవనావకాశాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. ఇటీవల యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఏపీఎంఎల్‌తో బాధపడుతున్న మిర్యాలగూడకు చెందిన 20 ఏళ్ల యువకుడు జ్వరం, దంతాల నుంచి రక్తస్రావం, తలనిర్బంధం, శరీరంపై రక్తస్రావ మచ్చలతో యశోద హాస్పిటల్‌కు చేరాడన్నారు. పరీక్షల్లో తీవ్ర ప్లేట్లెట్ లోపం రక్త సంబంధిత అసమానతలు గుర్తించబడ్డాయన్నారు. మరింత పరిశీలనలతో అతడికి అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా (ఏపీఎంల్) నిర్ధారణయ్యిందన్నారు. రోగికి ఆర్సెనిక్ ఆధారిత ఇండక్షన్ కెమోథెరపీ ఎటీఆర్ఎ అందించడంతో పాటు పీఆర్‌బీసీ, ప్లేట్లెట్ ట్రాన్స్‌ఫ్యూషన్లు, క్రయోప్రెసిపిటేట్, యాంటీబయోటిక్స్, యాంటీఫంగల్స్, నిరంతర వైద్య పర్యవేక్షణ అందించామన్నారు. నేత్ర, న్యూరో, ఈఎన్‌టీ నిపుణుల సూచనలతో బహుశాఖల వైద్య బృందం సమన్వయంతో చికిత్స అందించారు. తదుపరి దశలో రోగికి కన్సాలిడేషన్ కెమోథెరపీ నిర్వహించారు. చికిత్స కాలంలో రోగిని నిరంతరం ల్యాబ్ పరీక్షలు, అవసర స్కానింగ్ ద్వారా పర్యవేక్షించారు.

- అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా (ఏపీఎంల్)
- తీవ్రత ప్లేట్లెట్ లోపం
- ఇండక్షన్ కన్సాలిడేషన్ కెమోథెరపీ దశ
- చేసిన చికిత్సల ఎటీఆర్ఎ, ఆర్సెనిక్ ట్రయాక్సైడ్ ఆధారిత కెమోథెరపీతో పాటు, రక్తమార్పిడి, ఇన్ఫెక్షన్ నియంత్రణ, ఎలక్ట్రోలైట్ పర్యవేక్షణ లక్షణాల ఆధారిత చికిత్సలను అందించారు. క్రమంగా రక్త శాతం మెరుగుపడి, రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరపడిందన్నారు.

**వైద్యుల అభిప్రాయాలు**

అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా అత్యవసర వైద్య పరిస్థితి. దీనిని సకాలంలో గుర్తించి ఆర్సెనిక్ ఆధారిత చికిత్స (ఎటీఆర్ఎ) ప్రారంభించడం అత్యంత కీలకమన్నారు. సమయానికి తీసుకున్న చర్యలు, నిరంతర పర్యవేక్షణ, బహుశాఖల వైద్య సమన్వయం వల్ల రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడిందని వంశీకృష్ణరెడ్డి చికిత్సకు రోగి మంచి స్పందన చూపించాడు. రక్త కౌంట్లు స్థిరపడగా, రక్తస్రావ లక్షణాలు పూర్తిగా తగ్గాయన్నారు. చికిత్స సమయంలో ఎలాంటి తీవ్ర సంక్లిష్టతలు తలెత్తలేదు. నిర్ణీత చికిత్స దశలు పూర్తయ్యాక, రోగిని స్థిరస్థితిలో డిశ్చార్జ్ చేసి, క్రమం తప్పకుండా ఫాలోఅప్‌కు సూచించారు. ఈ కేసుతో యశోద హాస్పిటల్స్ క్లిష్ట రక్త క్యాన్సర్ కేసులను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించినదన్నారు. ఆధునిక చికిత్సలు, అనుభవజ్ఞ వైద్యులు 24 గంటలు ఐసీయూ సదుపాయాలతో యశోద హాస్పిటల్స్ కేన్సర్ చికిత్స విభాగంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు యశోద డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. యశోద హాస్పిటల్స్ అన్ని బ్రాంచీల్లో అత్యాధునిక కేన్సర్ చికిత్స సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాలు అందుబాటులో ఉండి, అత్యవసర రక్త క్యాన్సర్ కేసులకు అత్యంత సమర్థవంత చికిత్సను అందించగలమన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చట్ట భద్రత కమిటీ ఏర్పాటు చేయాలి

## ఈ నెల 29 న వరంగల్ మహా దీక్షను విజయవంతం చేయండి

### తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ బట్టు రాజేందర్ నాయక్

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి )** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం చట్ట భద్రత కమిటీ ని ఏర్పాటు చేయాలని ఈ నెల 29 న వరంగల్ లో నిర్వహించే మహా దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ రాజేందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ముదిగొండ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల్లో భాగంగా హామీ ఇచ్చిన విషయం లో మూడు అడుగులు ముందుకు ముప్పై అడుగుల వెనక్కీ అన్నట్టు ప్రభుత్వం తీరు ఉందని ఉద్యమకారుల చట్ట భద్రత కమిటీని ఏర్పాటు చేయడంలో తాత్సరం వహిస్తున్న రేవంత్ సర్కార్ ను నిరసిస్తూ ఈ నెల 29 న మహా దీక్షను అన్ని జిల్లాల ఉద్యమ కారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటి మెంబర్లు గా సురేపల్లి సీతారాములు కొండలరావు జిల్లా కో కన్వీనర్ గా పరికపల్లి యల్లయ్య గౌడ్ ముదిగొండ మండల కన్వీనర్ గా పసుపులేటి విజయ్ సారధి మండల కో కన్వీనర్లు గా పగడాల శ్రీను నారపని వెంకట్ మండల కమిటీ సభ్యులు గా లంజపల్లి బాబు లను ఎన్నుకున్నారు.



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు మార్చి 26 ప్ర బా తసూర్య:** ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, పాలకవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. గంధమల్ల రిజర్వాయర్ నుండి బిక్కేరు వాగులోకి విడుదల చేసిన సాగునీరు మందనపల్లి శివారు చేరుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే అయిలయ్య ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని తెలిపారు. రైతుల కష్టాలు తెలుసుకొని పంట పొలాలు ఎండిపోకుండా ప్రతి ఏడాది నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బిక్కేరు వాగు, అశ్వరావుపల్లి రిజర్వాయర్, దేవాదుల ప్రాజెక్టు కాలువల ద్వారా సాగునీరు అందిస్తూ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే బీర్ల అయిలన్న ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన సేవలు అందిస్తూ ప్రజానాయకుడిగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి భవిష్యత్తులో మంత్రి పదవి ఇవ్వాలని మందనపల్లి గ్రామ ప్రజల తరపున అధిష్టానాన్ని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరి మద్దతుతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్న అయిలన్నకు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో జై అయిలన్న నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా పాల్గొన్నారు. సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య గారు గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్ పాల సెంటర్ చైర్మన్ కడ కంచి స్వాములు వార్డు సభ్యులు కడ కంచి శ్రీలత కడకంచి రాజు ఊట్కూరి అంజయ్య కుర్రి సాయికుమార్ తదితర సీనియర్ నాయకులు యువ నాయకులు రైతులు గ్రామస్తులుఅందరూ పాల్గొన్నారు

## ఆలేరు ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఉపేందర్ రెడ్డి, శోభారాణి




**ఆలేరు, మార్చి 26 (ప్రభాత సూర్య):** ఆలేరు నియోజకవర్గ ప్రజలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం నవమి రోజున వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ప్రత్యేకతను వారు గుర్తుచేశారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని శ్రీరామచంద్ర మూర్తులను ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు.

# స్కాలర్షిప్పుల కోసం పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో బంద్...





**ఆలేరు మార్చి 26 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పది వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్ష కారుదర్శులు మామిడాల ప్రవీణ్, ఆర్.ఉదయ్ లు అన్నారు. స్కాలర్ షిప్స్, రియంబేర్స్ మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల బంద్ పిలుపులో భాగంగా ఆలేరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు బంద్ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ , ఉదయ్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి నేడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, రియంబేర్స్ మెంట్లు పది వేల కోట్ల పెండింగ్లో ఉన్నాయని, అధికారంలోకి రాగానే ఈ బకాయిలు అన్ని విడుదల చేస్తామని తెలిపారని చెప్పారు.ఏ సంవత్సరంకి ఆ సంవత్సరం స్కాలర్షిప్పులను విడుదల చేసి, విద్యారంగానికి 15% నిధులను కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని తుంగలో తొక్కాడని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు ఒకసారి కూడా విడుదల చేయకుండా, ప్రైవేట్ యాజమాన్యాలు నిరంతర బందు నిర్వహించిన సందర్భంలో బందు విరమించండి స్కాలర్షిప్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, కేవలం మంత్రులకు సన్నిహితులుగా ఉన్న కాలేజీ యాజమాన్యాలకి మాత్రమే బిల్లులు విడుదల చేసి విద్యార్థులను యజమాన్యాలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఈ మొండి వైఖరిని విడనాడకపోతే విద్యార్థులందరినీ పెద్ద ఎత్తున ఆందోళనకి పిలుపునిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని అసెంబ్లీని ముట్టడిస్తామని మంత్రులు ఎవరిని రోడ్లపైకి రానివ్వమని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు .అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి బకాయిపడిన 218 కోట్ల బిల్లులను విడుదల చేయాలని, విద్యారంగానికి కనీసం 30% నిధులను బడ్జెట్లో పెట్టాలని, వాటిని ఏ ఇతర పథకాలకు మళ్ళించకుండా విద్యారంగానికి మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మేజాడి కుమార్, ఆకుల కృష్ణ పిడిఎస్యు నాయకులు తమ్మడి చరణ్,మామిడాల భాను, కళ్లెపు ప్రణయ్, నరసింహారెడ్డి, కమలేష్, దుర్గాప్రసాద్, విశాల్, సంధ్య, వైష్ణవి, బన్నీ, వరప్రసాద్, మాధురి తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి...



**ఆలేరు మార్చి 26 ప్రభాత సూర్య..** వరంగల్ జిల్లా నల్లవెల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ వాసవి కన్య పరమేశ్వరి దేవాలయం వ్యవస్థాపకులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ అంజయ్య స్వామి. ఈ సందర్భంగా ఆరుద్ర నక్షత్రం లక్ష రుద్రాక్షలు, పంచాంగాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర దేవాలయం చైర్మన్ తాటిపల్లి రవీందర్ గుప్తా, ఆలయ కార్యవర్గ సభ్యులు గందె శ్రీనివాస్ గుప్తా ,బద్రీనాథ్ గుప్తా, వార్త జర్నలిస్ట్ గంగిశెట్టి నాగభూషణం గుప్తా, గ్రామ మాజీ సర్పంచ్ మాజీ, ఉపసర్పంచ్ రాజారాం, శ్రీనివాస్, ఆలయ అర్చకులు మురళీమోహన్, సూర్య మోహన్, ఆలయ పూజారి కృష్ణయ్య ,ఆర్యవైశ్య సంఘ నాయకులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బరిగెల అనూష జిల్లా మహిళా ఐఎన్టీయూసీ సంయుక్త కార్యదర్శి గా నియామకం

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ జిల్లా మహిళా ఐఎన్టీయూసీ సంయుక్త కార్యదర్శిగా బరిగెల అనూష ముదిరాజ్ నియామకం నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం షాపల్లి గ్రామానికి చెందిన బరిగెల అనూష ముదిరాజ్ను జిల్లా మహిళా ఐఎన్టీయూసీ సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మహిళా ఐఎన్టీయూసీ జిల్లా ఇన్చార్జ్, జిల్లా ఉపాధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అమ్మంటి సోమయ్య చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనూష ముదిరాజ్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు అమ్మంటి సోమయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఐఎన్టీయూసీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

## జన గణన విధులు సీనియార్టీ ప్రాతిపదికన సంబంధిత హాబిటేషన్ ఉపాధ్యాయులకు కేటాయించాలి -- టి ఎస్ యుటిఎఫ్

**మర్రిగూడ మార్చ్ 26 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోజనగన 2027 కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా ఉపాధ్యాయులకు విధుల కేటాయింపులు పూర్తి పారదర్శకతను పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మర్రిగూడ మండల శాఖ డిమాండ్ చేసింది .ఇందుకు అనుగుణంగా గురువారం నాడు మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి పున్నకృష్ణయ్య మాట్లాడుతూ దేశానికి అత్యంత కీలకమైన జనగణన కార్యక్రమంలో ఉపాధ్యాయుల బాధ్యతల కేటాయింపులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనియార్టీ ప్రాతిపదికన, హాబిటేషన్ వారిగా జరగాలని స్పష్టం చేశారు. ఈవిషయమై తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సానుకూలంగా స్పందిస్తూ తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు పి.నాగేంద్రమ్మ పాల్గొన్నారు.



## బిసి టైమ్స్ & బిసి సమాజ్ ఆధ్వర్యంలో చాకలి (రజక) సర్పంచులకు సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 26(ప్రభాత సూర్య):** బిసి టైమ్స్ & బిసి సమాజ్ ఆధ్వర్యంలో చాకలి (రజక) సర్పంచులకు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులుగా ఎన్నికైన చాకలి(రజక )సర్పంచులకు ఆత్మీయ అభినందన సత్కారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన బీసీ టైమ్స్ అండ్ బీసీ సమాజ్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసిన బిసి టైమ్స్ అండ్ బిసి సమాజ్ కమిటీ సభ్యులు అనంతరం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రాష్ట్రంలోనే 2వ మెజార్టీ సర్పంచిగా గెలిపించినటువంటి గ్రామ ప్రజల రుణం గ్రామాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు అలాగే ఈ విధంగా గెలిచినటువంటి సర్పంచులకు సన్మానం చేస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి బీసీ టైమ్స్ అండ్ బీసీ సమాజ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ ధనుశ్రీ దంపతులు,జర్నలిస్టులు మన తొలివెలుగు రఘు, సర్వేల్ సర్పంచ్ చందన రాజు,రాచకొండ టీవీ 5 రమేష్ , రాష్ట్రవ్యాప్తంగా రజక సర్పంచులు రజక బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## కొలనుపాకలో నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి:ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ఆలేరు, మార్చి 26(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సుమారు 70 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలోని సర్వే నంబర్ 8లో గుడిసెలను పరిశీలించిన ఆయన, పేదలు నివేశ స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నివేశ స్థలాలతో పాటు తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పేదల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పరిష్కారం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బోలగాని సత్యనారాయణ, చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, చిగుర్ల లింగం, చౌడబోయిన కనకయ్యతో పాటు రవి, పోతు ప్రవీణ్ యాదవ్, భవాని, సంపతి, పార్వతి, శంకర్, హేమలత, శ్రీనివాస్, పోచయ్య, మాణిక్యం, పుట్ట రమేష్, కందుల మధు, సుశీల, నర్ర సరిత, యాదమ్మ, రమేష్, క్రాంతి, చందు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయం ఇంక్విలాబ్ జిందాబాద్.విప్లవం లేనిదే పీడిత ప్రజల విముక్తి లేదు..



**ఆలేరు మార్చి 26 ప్రభాత సూర్య:** బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు కేవలం దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా షోలిజం రావాలని కోరుకున్నారని ఆ వైపుగా యువతరాన్ని ఇంక్విలాబ్ జిందాబాద్ అనే పదునైన నినాదం వెనక నడిపించాడాని ప్రభంజనం లా ప్రజా సమూహాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదంను నాశనం చేయడానికి ,దృఢంగా పోరు నడిపాడని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకుడు ఇక్కిరి శ్రీనివాస్ అన్నారు. కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సభ మోటకొండూరు మండలంలో ఇక్కుర్తి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాగడాల వెలుగులతో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు ఘనంగా విప్లవాంజలులు ఘటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పీ. వై .ఎల్ .నాయకులు ఆర్.జనార్ధన్, చిరబోయిన రాజయ్య, సాదుల శ్రీకాంత్, చిర బోయిన భద్రమ్మ, చిర బోయిన లక్ష్మి,ఊరడి అలివేలు,శికిలం వెంకటేష్,చిర బోయిన కొమురయ్య,శికిలం కుమారస్వామి,చిర బోయిన బాలయ్య,చిర బోయిన కృష్ణ,ఆకుల కృష్ణ, వంగాల మధుసూదన్ రెడ్డి, ఊరడి రామ చంద్రు,ఓరుగంటి మైసయ్య, కందుల శ్రీను,పల్లపు రాజు,శివరాత్రి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిల్లపల్లి సంత (అంగడి) వేలంపాట



**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి 26(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండలంలోని వాయిల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం రోజున నిర్వహించే ఆవులు, మేకలు, కూరగాయలు, చిరు దుకాణాల సంత (అంగడి)వేలంపాట మంగళవారం రోజున అనగా తేదీ 31 మార్చ్ 2026 ఉదయం 10.30 గంటలకు మండల పంచాయతీ అధికారి కే నరసింహారావు, సర్పంచ్ అయితరాజు సరళ చంద్రయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది . కావున వేలం పాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు (10,000/-) డిపాజిట్ గా గ్రామపంచాయతీ యందు చెల్లించి రసీదు తీసుకోగలరు. డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేలంపాటలో అనుమతించడం జరుగుతుంది.

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:**
**9346674443**
**పంచాయతీ కార్యదర్శి**
**వాయిల్లపల్లి**
**నారాయణపురం మండలం**




## శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి , అధికారులకి, అనధికారులకి, పాత్రికేయ మిత్రులకి కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్, సందీప్ యాదవ్ లు శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వ హాస్పిటల్ లో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది...






**ఆలేరు మార్చి 26 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళిక భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్టేషన్ ఫైర్ అధికారి అబ్దుల్ హామిత్ అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్రమత్తత పెంపొందించడం, ప్రమాద సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా మార్గదర్శనం చేయడం, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ముందుగానే ఎలా నివారించాలి, ప్రమాదం జరిగినప్పుడు ఎలా స్పందించాలి వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్లు, నిర్లక్ష్యంగా వాడే విద్యుత్ పరికరాల వల్ల ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని తెలియజేశారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సమయోచితంగా స్పందించడం చాలా ముఖ్యమని సూచించారు. చిన్న మంటలను నీరు, ఇసుక లేదా ఫైర్ ఎక్స్టింగ్విషర్ ద్వారా ఎలా అదుపులోకి తీసుకురావాలో ప్రదర్శనల ద్వారా చూపించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం ముఖ్యమని చెప్పారు. ఇంట్లో, ఆస్పత్రిలో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించడం, గ్యాస్ స్టౌవ్ వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండడం అవసరమని సూచించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్లు మరియు సిబ్బంది మరియు ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరతతో కుదేలు కానున్న వ్యవసాయ రంగం

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి

**మిర్యాలగూడ, మార్చి 26:-( ప్రభాత సూర్య):** రాష్ట్రంలో ఏర్పడిన కృత్రిమ పెట్రోల్ డీజిల్ కొరత వల్ల వ్యవసాయ రంగం కుదేలు కా నున్నట్టు సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధం పేరుతో డిజిల్ పెట్రోల్ గ్యాస్ కృత్రిమ కొరత ఏర్పరుస్తున్నారని దీనివల్ల గృహ అవసరాలే కాక వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుందని ప్రభుత్వం చొరవ తీసుకొని కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయకట్టు ప్రాంతమే కాక నానా ఆయకట్టులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పొట్ట దశలో వరి పొలాలు, కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయని కోత దశలో ఆయకట్టులో పొలాలున్నాయని ఈ దశలో పెట్రోల్ డీజిల్ అందకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇరాన్ అమెరికాలో జరుగుతున్న యుద్ధాన్ని ఆపే శక్తి ఉండి కూడా ఆపకుండా చేతులు ముడుచుకొని కూర్చోవడం సరైనది కాదన్నారు. పాలకులు రైతుల జీవితాలతో ఆడుకోవద్దని అది దేశానికే శ్రేయస్కరం కాదని వారు తెలిపారు. కొరతపై ప్రభుత్వం వెంటనే స్పందించి తీర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొరత లేదని మంత్రులు చెబుతున్న దాంట్లో వాస్తవం లేదని వారి ప్రకటన విరుద్ధంగా కింది స్థాయిలో జరుగుతుందని ఇలాంటి దివాలాకోరు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టొద్దని వారు హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నాయకులు మంగారెడ్డి రవి నాయక్ జగదీష్ చంద్ర ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్ జగన్ పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మునిసిపల్ బడ్జెట్

### రూ.76.88 కోట్లు ఆదాయం, రూ. రూ.79.7కోట్లు, లోటు రూ.2.9కోట్లు

### పట్టణాభివృద్ధికి రాజకీయాలకతీతంగా సహకరించాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ ,మార్చి 26:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సిపాలిటీ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాయం కంటే వ్యయం అధికం. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గురువారం లోటు బడ్జెట్ ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఇందులో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.76.88 కోట్ల ఆదాయం, రూ.79.70కోట్లు అంచనా వ్యయం చూపగా ఈ మేరకు ఆమోదించారు. పన్నులు 16.92 కోట్లు పన్నేతర ఆదాయం 9.20 కోట్లు, గ్రాంట్లు 48 కోట్ల 56 లక్షలు, డిపాజిట్లు, అప్పుల రూపంలో రెండు కోట్ల 20 లక్షల రూపాయలు చూపించారు. మొత్తంగా 76.88 కోట్లు ఆదాయ అంచనా బడ్జెట్ రూపొందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చార్జెడ్ వ్యయం 20.25 కోట్లు ఇతర నిర్వహణ వ్యయం 48.8 కోట్లు డిపాజిట్లు అడ్వాన్సులు 2.20 కోట్లు మున్సిపల్ పన్ను నుండి అభివృద్ధి పనులు 3.81 కోట్లు మొత్తంగా 79.70 కోట్లు వ్యయంగా చూపించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం నుండి జీతాలు పొరుగు సేవలు ఉద్యోగాల జీతాలు వారు సిద్ధ నిర్వహణ కరెంటు బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపు, 10 శాతం నిధులను హరితహారం పనులకు కేటాయించారు. అదేవిధంగా మున్సిపల్ నిధుల నుండి 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైన గ్రామాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీ ప్రజల నివసించే ప్రాంతాలలో, మురికివాడలో ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పన కోసం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. మిగిలిన మున్సిపాలిటీ నిధులను పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత మార్కెట్ అభివృద్ధి, జంతు వధశాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్ యార్డుల నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను ఆదాయ వ్యయాలను క్లుప్తంగా వివరించారు. సమావేశంలో 23 అంశాల ఏజెండాను సభ్యుల ముందు ఉంచగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ దుకాణ సముదాయంలోని 180 షాపులకు బహిరంగ వేలం నిర్వహించుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. వేసవికాలం దృష్ట్యా పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి సరఫరా నిర్వహణ, వివిధ వార్డులలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముందుగా మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి రాజకీయాలకతీతంగా సహకరించాలన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలో మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణాభివృద్ధి కోసం కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, మున్సిపల్ డిఇఇ వెంకన్న, ట్రాన్స్కో డిఈ శ్రీనివాసచారి, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

### శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ధ్వజారోహణం

### శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి



**చౌటుప్పల్, మార్చి 26, ప్రభాత సూర్య :** శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవం సందర్భంగా గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కలశస్థాపన అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమంను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కత్తి సుధాకర్ శర్మ,పెద్ది కిషోర్ శర్మ లచే వేదమంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. నేడు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి సంధ్య దంపతులు, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు, గుర్రం వెంకటేశం, వర్గాల వెన్నెల రవి గౌడ్ దంపతులు, తూర్పాటి నరసింహ, 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్ అనిత దంపతులు, బొంగు జంగయ్య గౌడ్,16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్, సుర్వి నర్సింహా గౌడ్, చిక్క నరసింహ, మాజీ ఎంపీపీ ముత్యాల భూపాల్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,బత్తులశ్రీశైలం గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి,బోడిగే బాలకృష్ణ గౌడ్ ,బొబ్బిళ్ళ శ్రీరాములు,ఉడుగు మల్లేష్ గౌడ్, డాకోజి లక్ష్మీనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, భువనగిరి శ్రీనివాస్, వరగంటి బోవయ్య గౌడ్, పెద్ద గోని రమేష్ గౌడ్ చైనా బజార్, దీప రాజు, ఉడుగు రమేష్ గౌడ్, చందగల నాగరాజు గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్,

పస్తంగంగరాములు,చింతల రవీందర్ రెడ్డి, చింతల రాజు రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి,సంగమేశ్వర , వనం ధనుంజయ,మనుకుంట్లజంగయ్య గౌడ్, పాశం ఆంజనేయులు బొబ్బిళ్ళ కాళేశ్వర్ బొబ్బిళ్ళ శ్రీనివాస్, నల్ల పర్వతాలు యాదవ్, మహిళా భక్తులు కొసనం అనురాధ రాజపేట శ్రీలత , అనూష, మామిడి వెంకటమ్మ, దాడి పద్మ, మల్లీశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**మిర్యాలగూడ మార్చి 26:-( ప్రభాత సూర్య):** ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. మార్చి 26 డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు తెల్లవారుజామున నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కై బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు.జాబ్ క్యాలెండర్ ను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలన్నారు. యువత డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలన్నారు. క్రీడారంగం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. అరెస్టయిన వారిలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,టూ టౌన్ అధ్యక్షులు వదూద్ ఉన్నారు.



# జర్నలిస్ట్ రాంబాబు పోరాటానికి బీఎస్పీ మద్దతు

### ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు

### జర్నలిస్ట్ యూనియన్ లు ఇళ్ల స్థలాల పోరాటానికి మద్దతుగా రావాలి




**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్ట్ రాంబాబును గురువారం కలిసి బొడ్డు బాబురావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డు బాబురావు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఖమ్మంలో ప్రభుత్వం ఏర్పడక ముందే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కట్టించి ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డితో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు భట్టి విక్రమార్క లు ఇచ్చిన హామీలను కూడా ఆయన గుర్తు చేశారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాల కాలయాపన జరుగుతూనే ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 23.02 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం ఇవ్వడానికి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిలో ప్రభుత్వ భూమి పేరుతో బోర్డు పెట్టి ఆ మంత్రే కబ్జా చేస్తున్నాడా అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. అలా చేయకపోతే జర్నలిస్టులకు ఎప్పుడో కేటాయించే వారని పేర్కొన్నారు.న్యాయబద్ధంగా వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇప్పించాలని, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల ఆలస్యం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రేపటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే అన్నారు. వాడుకొని పదే పదే హామిలిచ్చి జర్నలిస్టులను మోసం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విమర్శించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా జర్నలిస్ట్ రాంబాబు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇచ్చిన అమలు చేయాలని ఖమ్మం జిల్లా మంత్రులను కోరారు. గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్టు రాంబాబుకు జర్నలిస్టు యూనియన్లు మద్దతు తెలిపి ఆయన పోరాటంలో భాగస్వామ్యమై ఇండ్ల స్థలాలు సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రాంబాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి విజయం సాధించాలని బొడ్డు బాబూరావు ఆకాంక్షించారు.



## రెడ్ నోటీసుల ప్రభావం.. ఆస్తి పన్నులు చెల్లిస్తున్న బకాయిదారులు

**ఆలేరు,మార్చి 26:** ఆలేరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిదారులకు ఇటీవల జారీ చేసిన రెడ్ నోటీసులకు స్పందన లభిస్తోంది. నోటీసులు అందుకున్న వారు వెంటనే స్పందించి తమ ఆస్తి పన్నులను చెల్లిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో 9వ వార్డుకు చెందిన ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ యాజమాన్యం ఈరోజు తమ ఆస్తి పన్ను బకాయిని పూర్తిగా చెల్లించినట్లు వెల్లడించారు.ఇంకా ఆస్తి పన్నులు చెల్లించని బకాయిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సాంబశివుడి 15వ వర్ధంతి

### నివాళులర్పించిన కట్ట శ్రీనివాస్




నల్గొండ ప్రభాత సూర్య: బిఆర్ఎస్ పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు మావోయిస్ట్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కోనపురి సాంబశివుడు 15వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ గడియారం సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద సాంబశివుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, చల్ల కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలి

### డిగ్రీ, పీజీ, బిఈడి, ఫార్మసీ కాలేజీల బంద్ -- పి.డి.ఎస్.యూ.



**ప్రభాత సూర్య// మాడుగుల పల్లి (మర్చి 26)ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రశీలో పెండింగ్లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంటు నిధులను వెంటనే విడుదల చేయకపోతే ముఖ్యమంత్రిని రోడ్లపై తిరగనివ్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) జిల్లా అధ్యక్షులు పోలె పవన్ అన్నారు విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీల బందుకు పిలుపునిచ్చింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో బంద్ ను నిర్వహించి ఎన్. జీ కాలేజ్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలె పవన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచిపోయిందని, అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని , పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేస్తామని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రెగ్యులర్గా నిధులను విడుదల చేస్తామని నమ్మ బలికిందని . కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయన దగ్గర నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడానికి మనసు రావడం లేదని అన్నారు . దాదాపు 10వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. ఈ నిధుల విడుదలకు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కోసం (పీడీఎస్ యూ )అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జిల్లాల్లో కలెక్టరేట్లను, మంత్రుల ఇండ్లను, హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్ను ముట్టడించిందని, పలు దపాలు ఛలో అసెంబ్లీ నిర్వహించి కేసులను సైతం ఎదుర్కొన్నదని, 2026 జూలై మొదటి వారంలో 72 గంటల పాటు బందు నిర్వహించిందని, ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించి నిర్బంధాన్ని ఎదుర్కొన్నదని . ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వానికి చలనం రావడం లేదని ఏద్దేవా చేశారు, ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి గారిని ఎక్కడికక్కడ రోడ్ల మీదకి రాకుండా అడ్డుకుంటామని పి.డి.ఎస్.యూ.గా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో విద్యారంగానికి, స్కాలర్షిప్లకు అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు గుండబోయిన హరీష్, కె. రాము, బి. నగేష్, యం.క్రాంతి, రాకేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం



**తుర్కపల్లి, మార్చి 26 ప్రభాతసూర్య:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షుడు చెడదీపు సత్యనారాయణ ,నల్ల విష్ణు, ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ముగ్గురు పుణ్య దంపతులతో కలిసి నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామ ముందు రోజు ఈ యజ్ఞాన్ని నిర్వహించడం ఆలయ కమిటీకి ఆనవాయితీగా కొనసాగుతోంది తదుపరి రోజు జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం నిర్విఘ్నంగా సాఫల్యవంతంగా జరగాలని గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఈ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. యజ్ఞంలో భాగస్వాములై ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లవ్ ప్రపోజ్ చేసిన ప్రొఫెసర్ .. చెప్పుతో కొట్టిన విద్యార్థిని

బెంగళూరు: తాను చదువు చెబుతున్న వి?ద్యార్థినికి ఆ ప్రొఫెసర్ ఐ లవ్యూ అన్నాడు. అంతే విద్యార్థిని చెప్పు తీసుకుని వాయించింది.కర్నాటకలోని నీలమంగళ మెడికల్ కాలేజీలో ఘటన జరిగింది. క్లాస్ రూంలోనే ఒక విద్యార్థినికి ప్రేమ ప్రతిపాదన పంపాడా ప్రొఫెసర్. మొదట తనకే ప్రతిపాదించిందని ఆరోపిస్తూ, ఆమెపై ఒత్తిడి తెచ్చి అక్కడినుంచి వెళ్లిపోయాడు. అయన పనితీరుపై విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహం కలిగింది. కళాశాల ప్రాంగణంలోనే ప్రొఫెసర్ను నిలదీసి చితకబాదారు. అతనికి గుణపాఠం నేర్పేందుకు చెప్పుతో కొట్టింది బాధిత విద్యార్థిని

## మోయినాబాద్ డ్రగ్స్ కేసు

### నిందితుల రిమాండ్ ఏప్రిల్ 8 వరకు పొడిగింపు

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా: మొయినాబాద్ ఫామ్హౌస్ డ్రగ్స్ కేసులో మూడు రోజుల పోలీస్ కస్టడీ ముగియడంతో నిందితులను పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలను ఈనెల 23న కోర్టు ఆదేశాల మేరకు కస్టడీకి తీసుకున్న పోలీసులు, విచారణ అనంతరం గడువు పూర్తయ్యాక రాజేంద్రనగర్ కోర్టులో ప్రవేశపెట్టారు. మూడు రోజుల కస్టడీలో సేకరించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు నిందితులను చంచల్గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో నిందితుల రిమాండ్ను ఏప్రిల్ 8 వరకు పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు...

## రాయపోల్ మండలంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్ధిపేట: రాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ అరెపల్లి లో ఫీల్డ్ విసిట్ లో ఉన్నట్లు సిబ్బంది తెలపగా వీడియో కాల్ చేసి నిజనిర్ధారణ చేశారు. ఏదో ఒక సాకు చెబుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రోజు వారిగా ఆసుపత్రి సమయ వేళలు పాటించాలని ఎల్లపుడు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.అనంతరం రాయపోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. తహసిల్దార్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటించాలని ఆదేశించారు. రిజిస్టేషన్ వివరాలు ఆరా తీశారు.ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ బిఎల్ఓ పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణలో మండలంలోని ఆయా గ్రామాల్లో భూ యజమానులతో మాట్లాడి ఆర్బిటరేషన్ 100 శాతం పూర్తి చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ముందడుగు

**చెక్కపల్లి, మార్చి 26:** అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) చెక్కపల్లిలో విద్యార్థులచే విత్తన బంతుల తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా విద్యార్థులకు విత్తన బంతుల తయారీ విధానం గురించి ఉపాధ్యాయులు ప్రాక్టికల్గా వివరించి చూపించారు. విత్తన బంతుల ద్వారా అడవుల విస్తరణకు ఎలా దోహదపడుతుందో, ప్రకృతి సంరక్షణలో వాటి పాత్ర ఏమిటో వివరించారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 1000కు పైగా విత్తన బంతులను తయారు చేశారు.

## ఏసీబీకి చిక్కిన మామడ ఎస్సై అశోక్

**నిర్మల్:** సమాజంలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జీతమే కాకుండా మరింత ఎక్కువ డబ్బులు పొందాలనే ఆశతో కొంత మంది ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారు. తాజాగా మామడ ఎస్సై లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. గురువారం పోలీస్ స్టేషన్ పై అవినీతి నిరోధశాఖ అధికారులు దాడులు చేపట్టారు. ఓ రియల్ ఎస్టేట్ సంస్థ నుండి రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు స్టేషన్ ఎస్సై తీగల అశోక్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన హోం మంత్రి అనిత

**మార్కాపురం:** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రులు వంగలపూడి అనిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని హోంమంత్రి ఆదేశాలు ఇచ్చారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## ఎడిటోరియల్



# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా?

**వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది.**

అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5–6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అప్ఘనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం



ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి.

# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్‌తోఓ కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా తన నిఘా సామర్థ్యానికి సీఐఏ పదును పెట్టింది. తద్వారా.. ఖమేనీ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తదుపరి అడుగుల గురించి మరింత కచ్చితత్వంతో అంచనాలు వేయగలిగే సత్తాను సాధించింది. ఖమేనీ కదలికలపై అత్యంత విశ్వసనీయ సమాచారాన్ని సీఐఏ.. ఇజ్రాయెల్‌తో పంచుకుంది. ఆ వెంటనే ఇంటెలిజెన్స్, సైనిక ప్రణాళికపై కసరత్తు మొదలైంది. ఖమేనీ భేటీ శనివారం సాయంత్రం ఉండొచ్చని తొలుత అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భావించాయి. అయితే ఆ సమావేశం ఉదయమే జరుగుతున్నట్లు చివరి నిమిషంలో ఇజ్రాయెల్ నిఘా అధికారులకు సమాచారం అందింది. దీంతో శనివారం ఉదయమే టెహ్రాన్‌పై విరుచుకుపడాలని నిర్ణయించు కున్నారు. ఖమేనీపై దాడితో యుద్ధాన్ని ప్రారంభించాలని తీర్మానించుకున్నారు. పోరు మొదలయ్యాక ఆయన బంకర్‌లో తలదాచుకోవచ్చన్న భావనకు అమెరికా, ఇజ్రాయెల్‌లు వచ్చాయి. ఆ సమయంలో ఇరాన్ జాతీయ భద్రతా అధికారులు ఒక భవనంలో.. ఖమేనీ మరో భవనంలో ఉన్నారు. అయినా ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే– ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన..

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.